నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**భారత్@144 కోట్లు**

ప్రస్తుతం భారతదేశ జనాభా 144 కోట్లు అని యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక ఏప్రిల్ 17న వెల్లడించింది. 0-14 ఏండ్ల వయస్సులో ఉన్నవారు 24 శాతం, 10-19 ఏండ్ల మధ్యనున్న వారు 17 శాతం, సీనియర్ సిటిజన్లు 7 శాతం అని పేర్కొన్నది. 2021లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లు అని, ప్రసవ సమయంలో శిశు మరణాల సంఖ్య బాగా తగ్గిందని నివేదిక వెల్లడించింది. పురుషుల ఆయుర్దాయం 71, స్త్రీల ఆయుర్దాయం 74 ఏండ్లు.

nipuna
Every Wednesday Free Supplement
03.
5 జూన్ 2024
పేజీలు 8

# ‘నా తల్లి తెలంగాణరా తిరగబడ్డ వీణరా’ పాట రచయిత ఎవరు?

## గతవారం తరువాయి

**127. రోశయ్య అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పార్టీలు ఏవి?**

ఎ. సీపీఐ  బి. సీపీఎం
సి. ఎంఐఎం  డి. టీడీపీ
1) ఎ, బి, డి  2) బి, డి
3) బి, సి, డి  4) బి, సి

**128. కింది నేతలు, వారి యాత్రలను జతపర్చండి.**

ఎ. జీ కిషన్ రెడ్డి  1. జల సాధన పాదయాత్ర
బి. కే నారాయణ  2. తెలంగాణ ఆత్మగౌరవ యాత్ర
సి. దేవేందర్ గౌడ్  3. ప్రజా పోరుయాత్ర
డి. కేసీఆర్  4. తెలంగాణ పోరుయాత్ర
1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**129. హైకోర్టు కింది ఏ తీర్పులో హైదరాబాద్ ఆరో జోన్‌లో అంతర్భాగం అని పేర్కొన్నది?**

1) ఏవీఎస్ నరసింహారావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
2) వీ వెంకట్‌రెడ్డి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
3) సర్దార్ హరిసింగ్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
4) పీవీ రాధాకృష్ణ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**130. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**

1) తెలంగాణ జర్నలిస్టుల ఫోరం- కలం కవాతు
2) హెచ్ఎంటీవీ చానల్- దశ - దిశ
3) టీ జేఏసీ స్టేట్ కో ఆర్డినేటర్- మల్లెపల్లి లక్ష్మయ్య
4) ఎరుకల హక్కుల పోరాట సమితి- వోలిగి ప్రభాకర్

**131. తెలంగాణ సాధన కోసం ఏర్పాటైన పార్టీలు, తర్వాత అవి విలీనమైన పార్టీలతో జతపర్చండి.**

ఎ. జై తెలంగాణ పార్టీ  1. బీజేపీ
బి. తల్లి తెలంగాణ పార్టీ  2. పీఆర్‌పీ
సి. నవతెలంగాణ ప్రజాపార్టీ  3. టీఆర్ఎస్
డి. తెలంగాణ నగారా సమితి  4. కాంగ్రెస్
1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**132. కింది అంశాలను గమనించండి.**

ఎ. 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేశాడు
బి. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెకు కేసీఆర్ పిలుపునిచ్చాడు
సి. జాయింట్ యాక్షన్ కమిటీ (టీ జేఏసీ) నుంచి తెలుగుదేశం పార్టీ బహిష్కరణ
డి. ‘ఇంటికో మనిషి, చేతికో జెండా చలో హైదరాబాద్’ అనే నినాదం మిలియన్ మార్చ్ కార్యక్రమంలో భాగంగా ఇచ్చారు
**పై వాటిలో సరైన వాక్యాలు గుర్తించండి?**
1) ఎ, బి, సి, డి  2) బి, సి, డి
3) ఎ, బి, సి  4) ఎ, సి

**133. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా ‘101 అబద్ధాలు’ అనే పుస్తకం రాసిన వ్యక్తి- పరకాల ప్రభాకర్
బి. 101 అబద్ధాలు అనే పుస్తకానికి సమాధానంగా ‘మిషన్ తెలంగాణ వెబ్‌సైట్’లో దీటైన సమాధానాలు ఇచ్చినది- కొణతం దిలీప్
1) ఎ సరైనది, బి కాదు
2) బి సరైనది, ఎ కాదు
3) ఎ, బి సరికావు
4) ఎ, బి సరైనవే

**134. శ్రీకృష్ణ కమిటీ సభ్యులకు సంబంధించి కింది వాటిలో సరికానివి గుర్తించండి.**

ఎ. కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి- వీకే దుగ్గల్
బి. రవీందర్ కౌర్- నల్సార్ యూనివర్సిటీ డైరెక్టర్
సి. రణ్‌బీర్ సింగ్- ఢిల్లీ ఐఐటీ ప్రొఫెసర్
డి. అబూసలే షరీఫ్- ఆర్థికవేత్త
1) ఎ, బి  2) సి, డి
3) బి, సి, డి  4) బి, సి

**135. తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చిన నాయకులు, వారి పార్టీలను జతపర్చండి.**

ఎ. అజిత్ సింగ్  1. లోక్‌జనశక్తి
బి. జార్జ్ ఫెర్నాండెజ్  2. మిజో నేషనల్ ఫ్రంట్
సి. ఫన్‌లాల్ జామ  3. జనతాదళ్ యునైటెడ్
డి. రాంవిలాస్ పాశ్వాన్  4. రాష్ట్రీయ లోక్‌దళ్
1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**136. తెలంగాణ రాష్ట్ర సమితి చేపట్టిన వివిధ కార్యక్రమాలను కాలానుక్రమంలో అమర్చండి.**

ఎ. సమర శంఖారావం
బి. తెలంగాణ ఆత్మగౌరవ సభ
సి. సింహగర్జన  డి. వరంగల్ జైత్రయాత్ర
1) సి, డి, బి, ఎ  2) డి, సి, బి, ఎ
3) సి, డి, ఎ, బి  4) డి, సి, ఎ, బి

**137. కింది వాటిని జతపర్చండి.**

ఎ. హితేన్ భయ్యా కమిటీ  1. గవర్నమెంట్ ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్
బి. గంగోపాధ్యాయ కమిటీ  2. విద్యుచ్ఛక్తి
సి. కోనేరు రామకృష్ణారావు కమిటీ  3. ప్రభుత్వ రంగ సంస్థలు
డి. సుబ్రమణ్యం కమిటీ  4. ఉన్నత విద్య
1) ఎ-1, బి-3, సి-4, డి-2  2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3  4) ఎ-2, బి-4, సి-3, డి-1

**138. పాటలు, వాటి రచయితలను జతపర్చండి.**

ఎ. రాజ్యహింస పెరుగుతున్నాదో  1. నందిని సిధారెడ్డి
బి. పదండి జైత్రయాత్ర కదిలింది  2. జూలూరి గౌరీశంకర్
సి. ఒక పువ్వు ఒక నవ్వు  3. గోరటి వెంకన్న
డి. నా తల్లి తెలంగాణరా తిరగబడ్డ వీణరా  4. గద్దర్
1) ఎ-3, బి-2, సి-4, డి-1  2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4  4) ఎ-3, బి-4, సి-1, డి-2

**139. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ. తెలంగాణ గాంధీ- భూపతి కృష్ణమూర్తి
బి. మిస్టర్ తెలంగాణ- కేశవరావ్ జాదవ్
సి. తెలంగాణ బాబాయి- కేవీ రంగారెడ్డి
డి. తెలంగాణ సిద్ధాంత కర్త- ప్రొ. జయశంకర్
1) ఎ, బి, సి, డి సరికావు
2) ఎ, బి, డి సరైనవి
3) బి, డి సరైనవి
4) ఎ, బి, సి, డి సరైనవి

**140. కింది వాటిలో సరికానిది ఏది?**

1) వైతాళిక సమితి అనే సాహితీ సంస్థ- కాళోజీ నారాయణ రావు
2) తెలంగాణ విద్యావంతుల వేదిక- కోదండరాం
3) తెలంగాణ సంఘర్షణ సమితి- దేశపతి శ్రీనివాస్
4) తెలంగాణ జనసంఘటన్- చల్లా శంకర్



**141. రచయితలు, వారు రాసిన పుస్తకాల్లో సరైన జతను గుర్తించండి.**

ఎ. కోదండరాం- తెలంగాణ రాష్ట్రోదయం
బి. చుక్కా రామయ్య- బడిపంతుళ్లకు రాజకీయాలెందుకు
సి. పిట్టల రవీందర్- సాగరహారం గురించి ‘తెలంగాణ మార్చ్’
డి. కే శ్రీనివాస్- కొత్తవంతెన
1) ఎ, సి  2) బి, డి
3) ఎ  4) ఎ, బి, సి, డి

**142. కింది వాక్యాలను గమనించండి.**

ఎ. 2012లో జూబ్లీహిల్స్‌లో కాసు బ్రహ్మానంద రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారు- విమలక్క
బి. టీ జేఏసీ చైర్మన్ కోదండరాం ఓయూలో సోషియాలజీ సబ్జెక్టులో ప్రొఫెసర్‌గా పని చేశారు
**పై వాటిలో సరైనవి?**
1) ఎ సరికాదు, బి సరైనది
2) ఎ, బి సరైనవి
3) ఎసరైనది, బి సరికాదు
4) ఎ, బి సరికావు

**143. తెలంగాణ సాధించడానికి ప్రొ. జయశంకర్ ప్రతిపాదించిన మూడు ప్రధాన అంశాలు?**

1) తెలంగాణ ఎమ్మెల్యేల రాజీనామా, రాజ్యాంగ సంక్షోభం, జాతీయ పార్టీల ఆమోదం
2) రాస్తారోకోలు, ఆర్థిక మూలాలను నిరోధించడం, పార్లమెంటులో బిల్లు
3) తెలంగాణ ప్రాంతీయ పార్టీ ఏర్పాటు, తెలంగాణ ఎమ్మెల్యేల రాజీనామా, జాతీయ పార్టీలను ఒప్పించడం
4) అవగాహన, ఉద్యమం, రాజకీయ ప్రక్రియ

**గ్రూప్స్ ప్రత్యేకం**

**144. కింది వాటిని జతపర్చండి.**

ఎ. ఆకుల భూమయ్య  1. తెలంగాణ ముక్తి మోర్చా
బి. భూపతి కృష్ణమూర్తి  2. తెలంగాణ జనసభ
సి. వీ ప్రకాశ్  3. తెలంగాణ ప్రజాసమితి
డి. మురళీధర్ దేశ్‌పాండే  4. తెలంగాణ మహాసభ
1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-3, బి-2, సి-4, డి-1

**145. సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా జరిగిన వివిధ కార్యక్రమాలను, తర్వాత వాటి అనుబంధ సంఘటనల్లో సరైనవి గుర్తించండి.**

ఎ. పల్లె పల్లె పట్టాలపైకి
బి. వాక్ ఫర్ తెలంగాణ
సి. 14(ఎఫ్) పేరాను తొలగించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వంలో చర్చలకు జేఏసీ నేతలను ఢిల్లీకి తీసుకెళ్లడానికి, రాష్ట్ర మంత్రులు, జేఏసీ నేతల మధ్య ఒప్పందం జరిగింది
డి. ఔట్ సోర్సింగ్ నియామకాల్లో స్థానిక అభ్యర్థులకే అవకాశం ఇవ్వడం
1) ఎ, బి  2) ఎ, సి
3) ఎ, బి, సి  4) ఎ, బి, సి, డి

**146. కింది వాక్యాలను గమనించండి.**

ఎ. మిలియన్ మార్చ్‌లో భాగంగా ట్యాంక్ బండ్ వద్దకు వెళ్లిన కాంగ్రెస్ ఎంపీలు మధు యాష్కీ గౌడ్, కేశవరావులపై ఉద్యమకారులు దాడి చేశారు
బి. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఆంధ్రా వ్యక్తుల విగ్రహాలను ఉద్యమకారులు ధ్వంసం చేశారు
సి. ఆంధ్రా వ్యక్తుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నప్పుడు చిత్రీకరిస్తున్న మీడియాపై ఉద్యమకారులు దాడికి దిగారు
డి. ప్రొ. కోదండరాం ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకోగానే ఉద్యమకారులు అతడిని కేసీఆర్ ప్రసంగిస్తున్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్దకు చేతులపై ఎత్తుకుని ఊరేగిస్తూ తీసుకెళ్లారు
**పై వాటిలో సరికానివి ఏవి?**
1) ఎ, బి  2) సి, డి
3) ఎ  4) డి

**147. కింది కమిటీలు, వాటిలోని సభ్యులకు సంబంధించి సరికాని జతను గుర్తించండి.**

1) ప్రణబ్ ముఖర్జీ కమిటీ- రఘువంశ ప్రసాద్ సింగ్
2) శ్రీకృష్ణ కమిటీ- వీకే దుగ్గల్
3) ఆంటోని కమిటీ- సోనియాగాంధీ
4) జీవోఎం- పీ చిదంబరం

**148. కింది సింగరేణి యాత్ర (2011, నవంబర్ 9)కు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ. కోదండరాం నాయకత్వంలో ఒక బృందం ఖమ్మం జిల్లాలోని కోల్‌బెల్ట్ ప్రాంతాన్ని సందర్శించడం
బి. మల్లెపల్లి లక్ష్మయ్య నాయకత్వంలో ఒక బృందం ఆదిలాబాద్ జిల్లాలోని కోల్‌బెల్ట్ ప్రాంతాలను సందర్శించడం
సి. పిట్టల రవీందర్ నాయకత్వంలో ఒక బృందం కరీంనగర్‌లోని కోల్‌బెల్ట్ ప్రాంతం గోదావరిఖనిని సందర్శించడం
1) ఎ, బి, సి  2) సి
3) ఎ  4) బి

**149. కింది అంశాలను గమనించండి.**

ఎ. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో జరిగిన ‘సింహగర్జన’ సభలో తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్యకార్యాచరణ సమితి సకల జనుల సమ్మెకు పిలుపునిచ్చింది
బి. 2011, సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 24 వరకు 42 రోజులు సమ్మె జరిగింది
సి. సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశాడు
**పై వాటిలో సరైన వాక్యాలు గుర్తించండి?**
1) ఎ, బి, సి  2) ఎ, సి
3) ఎ, బి  4) బి

**150. కింది వాటిలో తెలంగాణ సమస్యకు అత్యుత్తమమైన పరిష్కారంగా శ్రీకృష్ణ కమిటీ దేన్ని సూచించింది?**

1) పది జిల్లాలతో కూడిన తెలంగాణ ఏర్పాటు
2) రాయలసీమ జిల్లాలతో కలిపి రాయల తెలంగాణ ఏర్పాటు
3) కేంద్ర సహకారంతో తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయడం
4) విస్తృత అధికారాలతో తెలంగాణ ప్రాంతీయ మండలి ఏర్పాటు చేసి సమైక్య రాష్ట్రాన్ని కొనసాగించడం

## సమాధానాలు

127-4, 128-3, 129-3, 130-3,
131-3, 132-4, 133-4, 134-4,
135-4, 136-3, 137-3, 138-3,
139-4, 140-3, 141-4, 142-3,
143-4, 144-3, 145-4, 146-4,
147-3, 148-3, 149-4, 150-4.

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

